ఈనాడు
epaper.eenadu.net

## మృత శిశువుల జనన రేటు తగ్గించాలి

సోమాజిగూడ, న్యూస్‌టుడే: దేశంలో పెరుగుతున్న మృత శిశు జనన రేటు తగ్గించేందుకు స్టిల్‌బర్త్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఎస్‌ఐ) కృషి చేస్తోందని సంస్థ అధ్యక్షురాలు డా.నీలం అగర్వాల్ తెలిపారు. 2030 నాటికి దేశంలో మృత శిశు జననాల రేటును ప్రతి వెయ్యి ప్రసవాలకు 13గా ఉందని, దాన్ని 10కి తగ్గించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు వివరించారు. శుక్రవారం ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్, స్టిల్‌బర్త్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా సోమాజిగూడలోని పార్క్ హోటల్‌లో శుక్రవారం మూడు రోజుల సదస్సును ప్రారంభించి ఆయన మాట్లాడారు.

Date : 14/09/2024 EditionName : TELANGANA( HYDERABAD )
PageNo : 08